క్లుప్తంగా

క్లినిక్‌లను సద్వినియోగం చేసుకోవాలి



ఏటూరునాగారం: మహిళల ఆరోగ్య పరిరక్షణ కోసమే మహిళా క్లినిక్‌లు ఏర్పాటు చేసినట్లు రొయ్యూర్ పీహెచ్‌సీ వైద్యాధికారిణి సుమలత అన్నారు. మండలంలోని ఆకులవారిఘణపురం 3వ సెంటర్‌లో మంగళవారం మహిళలకు వైద్య పరీక్షలు చేశారు. ఆరోగ్య సమస్యలుంటే వెంటనే క్లినిక్‌లో సంప్రదించి వాటికి సంబంధించిన చికిత్సలు ఉచితంగా పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌ఓ శారద, ఎల్‌టీ శ్రీనివాస్, ఎన్‌సీడీ స్టాఫ్ నర్సు శ్రీలత, ఏఎన్‌ఎం గీత, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే గండ్ర రాక

చిట్యాల: మండలంలోని నైన్‌పాక గ్రామంలో 33/11కేవీ విద్యుత్ ఉప కేంద్రం నిర్మాణానికి, వరికోల్‌పల్లి గ్రామ పంచాయతీ నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన, అలాగే గ్రామంలో సీసీ రోడ్ల ప్రారంభానికి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి నేడు(బుధవారం) రానున్నట్లు జెడ్పీటీసీ గొర్రె సాగర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు హాజరుకాగలరని ఆయన పిలుపునిచ్చారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కాటారం: కాటారం 132కేవీ సబ్‌స్టేషన్ మరమ్మతుల కారణంగా నేడు(బుధవారం) సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో విద్యుత్ అంతరాయం ఉంటుందని ట్రాన్స్‌కో ఏడీఈ నాగరాజు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు అంతరాయానికి సహకరించాలని ఏడీఈ కోరారు.

ఆర్థిక సాయం

టేకుమట్ల: మండలంలోని రాఘవరెడ్డిపేట గ్రామానికి చెందిన కన్నె మహేందర్ అనే గీత కార్మికుడు ఇటీవల అగ్ని ప్రమాదంలో తీవ్రంగా గాయపడి హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ పరామర్శించి, రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. అండగా ఉంటామని బాధితుడికి ధైర్యం చెప్పారు. అనంతరం వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు.

తిర్మలాపూర్‌లో..

చిట్యాల: మండలంలోని తిర్మలాపూర్ గ్రామానికి చెందిన చేరాల బిట్టు అనే విద్యార్థి ఇటీవల ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబానికి మృతుడిస్నేహితులు మంగళవారం రూ.14 వేలు ఆర్థిక సాయం అందజేసి అండగా నిలిచారు. స్నేహితులు నల్ల నవీన్, గోపాగాని నరేష్, అజయ్, ఆరెల్లి సురేష్, అశోక్, నరేష్, రాజు, ప్రశాంత్ ఉన్నారు.

దరఖాస్తు చేసుకోవాలి

మల్హర్: అర్హులైన రైతులు రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలని ఏఓ ముంజ మహేష్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 18/06/2023 నాటికి నూతన పాసు పుస్తకం పొందిన రైతులు బీమాకు దరఖాస్తు చేసుకోవాలని, 18 నుంచి 59 సంవత్సరాలు నిండిన వారు పట్టా పాస్‌బుక్, ఆధార్, నామిని ఆధార్ జిరాక్స్ పత్రాలతో క్లస్టర్ పరిధిలోని ఏఈఓలను సంప్రదించాలని ఆయన పేర్కొన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

దరఖాస్తుల ఆహ్వానం

కాటారం: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఐటీఐలో ఆగస్టు 2023 సెషన్ కోసం ఎన్‌సీవీటీ ప్యాట్రన్ కింద ఇంజనీరింగ్, నాన్ ఇంజనీరింగ్ ట్రేడ్స్‌లో రెండవ దశ ప్రవేశ కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ భిక్షపతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నేటి(బుధవారం) నుంచి ఈ నెల 31 వరకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని పేర్కొన్నారు. అర్హులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు. దరఖాస్తు చేసుకొనే అభ్యర్థులు పదవ తరగతి సర్టిఫికెట్ ప్రకారం ఆన్‌లైన్ దరఖాస్తులో వివరాలు నమోదు చేయాలని, సెల్ఫ్ ఫొటోస్ అప్లోడ్ చేస్తే దరఖాస్తు తిరస్కరించబడుతుందని తప్పనిసరిగా పాస్‌పోర్టు సైజు ఫొటో మాత్రమే అప్లోడ్ చేయాలని సూచించారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

గణపురం: దగాపడ్డ తెలంగాణాలో మార్పు కోసం–మహా ఉద్యమం పేరిట ఏబీవీపీ ఆధ్వర్యంలో ఆగస్టు 1వ తేదీన హైదరబాద్‌లో నిర్వహిస్తున్న బహిరంగ సభను విజయవంతం చేయాలని బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మంద మహేష్ పిలుపునిచ్చారు. మండలకేంద్రంలో మంగళవారం మార్పు కోసం–మహా ఉద్యమం సభ వాల్ పోస్టర్లను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తొమ్మిది సంవత్సరాల పాలన విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు.

చెరువును తలపిస్తున్న గృహాలు..

- కాల్వల కబ్జాతో బయటకు వెళ్లని వర్షపు నీరు
- ఇబ్బందుల్లో ప్రజలు



సోమవారం కురిసిన భారీ వర్షానికి ఓ షాపులోకి చేరిన వర్షపు నీరు



రోడ్డుపై వరదనీరు నిలవడంతో స్కూటీపై వెళ్లేందుకు ఇబ్బంది పడుతున్న గృహిణి



నీటమునిగిన సీసీ రోడ్డు

ఏటూరునాగారం: మండలంలోని ఆకులవారిఘణపురంలో గల ఇళ్లు చెరువును తలపిస్తున్నాయి. సోమవారం కుసిన భారీ వర్షానికి వర్షపు నీరు బయటకు ప్రవహించపోవడంతో వరద నీరు ఇళ్ల ముందుకు చేరింది. వరద నీరు వెళ్లేందుకు ఏర్పాటు చేసిన కాల్వలను కబ్జా చేసి ఇంటి నిర్మాణాలు, అడ్డుగా గోడలు కట్టడంతో వర్షపు నీరు ఏటూ వెళ్లే ప్రతిస్థితి లేకుండా పోయింది. రోడ్లపై నుంచి ప్రవహిస్తూ ఇళ్లలోకి వచ్చి చేరుతుంది. అమ్మ ఆస్పత్రి ఎదురు గల్లిలోని సీసీ రోడ్డు మొత్తం మునిగిపోవడమే కాకుండా ఇటీవల లక్షలాది రూపాయలు వెచ్చించి నిర్మించిన కాల్వలపై నుంచి కూడా నీరు బయటకు ప్రవహించింది. అంతే కాకుండా ప్రధాన రోడ్డుకిరువైపుల రూ. 10లక్షలతో నిర్మించిన సైడ్ కాల్వల పనులు అసంపూర్తిగా ఉండడంతో వరద నీరు ఇళ్లలోకి వస్తుంది. కాల్వలు సక్రమంగా నీరు ప్రవహించే విధంగా కట్టకపోవడం ఒక కారణమైతే కాల్వలను కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేపట్టడం మరో కారణమనే ఆరోపణలు వ్యక్తమతున్నాయి. వరద నీరు ఇళ్లలోకి చేరడంతో విష కీటకలు, పాములు వస్తున్నాయని, ఎలా ఇళ్లలో ఉండాలని స్థానికులు భయాందోళన చెందుతున్నారు. అయితే గ్రామ పంచాయతీ సిబ్బంది సమ్మెలో ఉండడంతో నీటిని బయటకు పంపించే నాథుడే కరువయ్యారు. వర్షపు నీటిలోనే జీవనం సాగించాలాని ప్రజలు మండిపడుతున్నారు.

ఘనంగా ‘సీత్లా’ పండుగ



సీత్లా భవానికి మొక్కులు చెల్లిస్తున్న మహిళలు

ములుగు రూరల్: గోవిందరావుపేట మండలం పస్రా గ్రామంలో బంజారాలు సీత్లా భవాని పండుగ వేడుకలను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. సీత్లా వేడుకలను బంజారాలు డప్పుచప్పుళ్ల నడుమ సాంప్రదాయ నృత్యాలు చేస్తూ గ్రామ శివారులోని అటవీ ప్రాంతంలో విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా బంజార సంఘం జిల్లా అధ్యక్షుడు భూక్య సక్రునాయక్ మాట్లాడారు. సాంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వర్షాకాలంలో వర్షాలు సంవృద్ధిగా కురిసి పంటలు పండాలని, పశువులు బాగుండాలని అమ్మవార్లకు మొక్కులు చెల్లించామన్నారు. ఈ కార్యక్రమంలో రాజన్న, హంజీనాయక్, షేట్యానాయక్, మున్నానాయక్, సోంలా, రాంబాబు, లక్కు, ఉమేష్, వెంకన్న, సుమలత, భద్రమ్మ, హరిలాల్ తదితరులు పాల్గొన్నారు.

టీడబ్ల్యూటీఈ జేఏసీ ఎన్నిక



ఎన్నికైన జేఏసీ కమిటీ నాయకులు

ఏటూరునాగారం: ట్రైబల్ వెల్ఫేర్ హెడ్మాస్టర్స్, టీచర్స్, ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర చైర్మన్ లింగాల శ్రీరాములు ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని చిన్నబోయినపల్లి ఆశ్రమ పాఠశాలలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఐటీడీఏ స్థాయి చైర్మన్‌గా శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా చెంచయ్య, కో చైర్మన్ జబ్బు రవి, అడిషనల్ సెక్రటరీగా హరిలాల్, వైస్ చైర్మన్ సర్వన్‌కుమార్, రవీందర్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, బుచ్చయ్యలను ఎన్నుకున్నారు. గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయ, ఉద్యోగులు, విద్య సమస్యల పరిష్కారం కోసం జేఏసీ కృషి చేస్తోందని శ్రీరాములు పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించి వారికి నూతన కార్యావర్గం కృతజ్ఞతలు తెలిపారు.

ఆదివాసీ చట్టాలను అమలు చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న సతీష్

వెంకటాపురం(కె): ఏజెన్సీలో ఆదివాసీ చట్టాలను పటిష్ఠంగా అమలు చేయాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్ అన్నారు. మండల కేంద్రంలో ఆదివాసీ సంక్షేమ పరిషత్ ముఖ్య కార్యకర్తల సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీలో నిర్మిస్తున్న బహుళ అంతస్తులపై ఎల్‌టీఆర్ కేసులు నమోదు చేయాలన్నారు. ప్రభుత్వ భూముల్లో గిరిజనేతరులు చేపడుతున్న అక్రమ కట్టడాలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. పెసా చట్టాన్ని పటిష్ఠంగా అమలు చేయాలని కోరారు. ఆదివాసీల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి వహించాలన్నారు. నాయకులు పోందే మల్లు, కృష్ణబాబు, రామచంద్రయ్య, విజయ్ తదితరులు ఉన్నారు.

పెంచిన వేతనాలు విడుదల చేయాలి



సమ్మెలో మాట్లాడుతున్న సర్సయ్య

ములుగు రూరల్: మధ్యాహ్న భోజన కార్మికులకు సీఎం కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా పెంచిన వేతనాలను వెంటనే విడుదల చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు బండి నర్సయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం జిల్లా కేంద్రంలోని విద్యాశాఖ కార్యాలయం ఎదుట మధ్యాహ్న భోజన కార్మికులు చేపడుతున్న నిరవధిక సమ్మెకు ఆయన మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికుల పెండిగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలన్నారు. అసెంబ్లీ సాక్షిగా సీఎం కేసీఆర్ ప్రకటించిన వేతనాలు ఇప్పటికీ అందలేదన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి వెంటనే పెంచిన వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అందించాల్సిన కోడిగుడ్లు, ఇతర సామాగ్రిని వెంటానే అందించాన్నారు. సమస్యలను పరిష్కరించని పక్షంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముత్యాల రాజు, రాజేందర్, సామల రమ, రాజకుమారి, ప్రమీల, శోభ, పోచమ్మ, సరోజన, ఫర్వీన, రమణ, ఉమ, శ్రీనివాస్, సుజాత, సీత, మహలక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమాలతోనే సమస్యల పరిష్కారం



సమావేశంలో మాట్లాడుతున్న నాయికులు

వాజేడు: ఉద్యమాలు చేస్తేనే సమస్యలు పరిష్కారమవుతాయని, వాడబలిజ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చింతూరి వెంకట్రావ్ అన్నారు. మండలంలోని ధర్మవరంలో వాడబలిజ సేవా సంఘం సభ్యులతో మంగళవారం సమావేశం నిర్వహించి మాట్లాడారు. బీసీ చేతివృత్తిదారులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన లక్ష రూపాయల పథకం జాబితాలో వాడబలిజలు లేక పోవటం దురదృష్టకరమన్నారు. రాష్ట్రంలోని వాడబలిజల సమస్యల పరిష్కరం కోసం దశల వారీగా ఉద్యమం చేపట్టాలిసిన సమయం వచ్చిందన్నారు. అందరూ ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. తోట మల్లికార్జునరావు, దామోదర్, రమణయ్య, చింతూరి గాంధీ, సూర్యం పాల్గొన్నారు.

బంద్‌ను విజయవంతం చేయాలని

ములుగు రూరల్: విద్యారంగ వ్యవస్థను బలోపేతం చేసి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నేడు(బుధవారం) విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో చేపడుతున్న బంద్‌ను విజయవంతం చేయాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రత్నం ప్రవీణ్ కోరారు. మండల కేంద్రంలో మంగళవారం ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. పాఠశాలల్లో మౌళిక వసతులు కల్పించాలని, విద్యారంగాన్ని మరింత బలోపేతం చేయాలన్నారు. బంద్‌కు డీవైఎఫ్ఐ మద్దతు ప్రకటిస్తుందన్నారు.

గిరిజన కళాశాలల్లో అడ్మిషన్లు పొందాలి



స్పాట్ కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న ఆర్‌సీఓ

ఏటూరునాగారం: గిరిజన గురుకుల బాలికల, బాలుర కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభించినట్లు మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు జిల్లాల రీజినల్ కో ఆర్డినేటర్ రాజ్యలక్ష్మి వెల్లడించారు. మండల కేంద్రంలోని బాలుర స్పోర్ట్స్ కళాశాల ఆవరణలో మంగళవారం స్పాట్ అడ్మిషన్ల కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. పదో తరగతిలో మెరిట్ ప్రకారం 10 నుంచి 8 వరకు జీపీఏ సాధించిన వారికి కౌన్సిలింగ్ నిర్వహించి ఆయా గ్రూపుల వారీగా సీట్లను కేటాయిస్తామన్నారు. ఏటూరునాగారం స్పోర్ట్స్ కళాశాల, మహబూబాబాద్, మరిపెడ, రెడ్యాల, ములుగు, కాటారం, దామెరవంచ కళాశాలల్లో 51 మందికి ఇంటర్ ప్రథమ సంవత్సరంలో స్పాట్ కౌన్సిలింగ్ ద్వారా సీట్లు కల్పించనున్నట్లు తెలిపారు. అదే విధంగా మరో 152 సీట్లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. మూడు జిల్లాలకు చెందిన గిరిజన బాలురు వెంటనే స్పాట్ అడ్మిషన్ పొందాలన్నారు. అలాగే భూపాలపల్లి, మహబూబాబాద్, ములుగు జిల్లాల్లో గల గిరిజన బాలికల గురుకుల కళాశాలల్లో 170 సీట్లు ఖాళీగా ఉన్నాయని, విద్యార్థినులు అడ్మిషన్లు పొందాలని సూచించారు. సర్టిఫికెట్లను పరిశీలించి నిబంధనల ప్రకారం సీట్లు భర్తీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఓ వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ నారాయణనాయక్, ముత్తయ్య, దాస్ సింగ్, రాజేందర్, ఉప్పలయ్య పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



రికార్డులు పరిశీలిస్తున్న డీఎంహెచ్‌ఓ

మంగపేట: వర్షాకాలం దృష్ట్యా సీజన్ వ్యాధుల బారిన పడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యాధికారి అల్లెం అప్పయ్య అన్నారు. మండలంలోని చుంచుపల్లి పీహెచ్‌సీని మంగళవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వంహించి మాట్లాడారు. వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. సీజన్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలకు సూచనలు ఇవ్వాలని, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించాలన్నారు. అనంతరం రిజిస్టర్, పీహెచ్‌సీ నిర్వహణ రికర్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అఫీసర్ డాక్టర్ పవన్‌కుమార్, పీహెచ్‌సీ వైద్యాధికారి యమున, వేణు, పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

నాణ్యమైన విత్తనాలు కొనుగోలు చేయాలి



వెంకటాపురం(కె): స్క్రీన్‌తో అవగాహన కల్పిస్తున్న సంస్థ ప్రతినిధులు

వెంకటాపురం(కె): నాణ్యమైన విత్తనాలు మాత్రమే కొనుగోలు చేయాలని తెలంగాణ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ వరంగల్ వారి ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు తెలంగాణ సీడ్స్ ఏ విధమైన మేలు రంకం విత్తనాలను అందజేస్తుంది, వృద్ధి చేసిన విత్తనాలు తదితర అంశాల పై బస్సుపై స్క్రీన్ ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు. విత్తన సంస్థ నుంచి అగ్రోస్, పీఏసీఎస్ ద్వారా విత్తనాలను అందించడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యకరమంలో పీఏసీఎస్ చైర్మన్ చిడెం మోహన్‌రావు, కార్యదర్శి ఆర్‌వి సత్యనారాయణ, తెలంగాణ విత్తన సంస్థ అభివృద్ధి అధికారి భిక్షపతి పాల్గొన్నారు.

మంగపేట: మండల కేంద్రంలోని ఎఫ్ఎస్‌సీఎస్ కార్యాలయం వద్ద రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ వరంగల్ ఆధ్వర్యంలో రైతులకు నాణ్యమైన విత్తానాలపై విత్తనరథం ద్వార మంగళవారం అవగాహన కల్పించారు. రాష్ట్రంలో రైతాంగానికి మేలైన విత్తనాలను అందించడమే ధ్యేయంగా రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ పనిచేస్తుందని వారు తెలిపారు. రైతులకు అర్థమయ్యే విధంగా వీడియో ప్రదర్శన ద్వారా అవగాహన కల్పించారు. తెలంగాణలో అభివృద్ధి చేసే విత్తనాలను, ఆగ్రోస్, ఎఫ్ఎస్‌సిఎస్ ద్వార రైతులకు అందించడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎస్‌సీఎస్ వైస్ చైర్మన్ కాడబోయిన నరేందర్, సీఈఓ జగన్నాథరావు, సిబ్బంది రమేష్, విత్తనాభివృద్ధి అధికారి నర్సింహారావు రైతులు పాల్గొన్నారు.

వెనక్కి తగ్గని పంచాయతీ కార్మికులు



ములుగు రూరల్: అంబేడ్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేస్తున్న జీపీ కార్మికులు



ఏటూరునాగారంలో..



వాజేడులో..



మంగపేటలో..



వెంకటాపురం(ఎం)లో..

ములుగు రూరల్: రాష్ట్ర ప్రభుత్వం తమ డిమాండ్లను పరిష్కరించే వరకు వెనక్కి తగ్గేదేలేదని జీపీ జేఏసీ కన్వీనర్ రఘు స్పష్టం చేశారు. కార్మికులు చేపడుతున్న నిరవధిక సమ్మె 6వ రోజుకు చేరుకోగా జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయితీ కార్మికుల న్యాయమైన డిమాండ్‌లను ప్రభుత్వం పరిష్కరించాలని అన్నారు. కార్మికులకు ఉద్యోగ భద్ర, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని అన్నారు. అర్హులైన కారోబార్‌లను పంచాయితీ కార్యదర్శులుగా గుర్తించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అశోక్, సాంబయ్య, సుధాకర్, రామకృష్ణ, రమేష్, బాబు, మాధవ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

ఏటూరునాగారం: గ్రామ పంచాయతీ కార్మికుల డిమాండ్‌లను ప్రభుత్వం నెరవేర్చాలని ఆ సంఘం రాష్ట్ర నాయకుడు సర్వ వెంకయ్య డిమాండ్ చేశారు. సమ్మెలో భాగంగా మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహానికి మంగళవారం పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మండలంలోని 12 గ్రామ పంచాయతీలకు చెందిన కార్మికులతో కలిసి పుర వీధుల్లో ర్యాలీ నిర్వహిస్తూ నినాదాలు చేశారు. అదే విధంగా గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని బీఎస్పీ ములుగు అసెంబ్లీ అధ్యక్షుడు, అసెంబ్లీ ఇన్‌చార్జ్‌లు ఎంపెల్లి వీరస్వామి, భిక్షపతిలు డిమండ్ చేశారు. పంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మెకు బీఎస్పీ నాయకులు మద్దతు తెలిపారు. ఆరు రోజులుగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వంలో చలనం రాకపోవడం బాధాకరమన్నారు. బహుజన్ సమాజ్ పార్టీ గ్రామ పంచాయతీ కార్మికుల పక్షాన పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ మండల అధ్యక్షుడు ఎంపెల్లి రాజు, జీపీ సిబ్బంది మినాజ్, లక్ష్మినారాయణ, ఇర్సవడ్ల రాజు, లాలయ్య, లక్ష్మి, సమ్మక్క, సత్యనారాయణ, శంకర్, రాంబాబు, ప్రణయ్, రమేష్ పాల్గొన్నారు.

వాజేడు: తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె మంగళవారం ఆరో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు తదితరులు ఉన్నారు.

మంగపేట: డిమాండ్ల సాధనకు జీపీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం 6వ రోజుకు చేరుకుంది. మండల కేంద్రంలోని ప్రజాపరిషత్ కార్యాలయం ఎదుట గల అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించి నిరసన తెలిపారు. అదే విధంగా కమలాపురంలో జేఏసీ ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి వినతిపత్రం అందించారు. గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న సిబ్బందిని పర్మనెంట్ చేయాలని, కారోబార్, బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని డిమాండ్ చేశారు. జీఓ 60 ప్రకారంగా కార్మికులకు కనీస వేతనం చెల్లించాలని, అర్హత కలిగిన సిబ్బందికి పదోన్నతి కల్పించాలన్నారు. జిల్లా జేఏసీ సభ్యులు కొమిరెల్లి, మండల అధ్యక్షుడు ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి లక్ష్మయ్య, కారోబార్ మహేష్, వెంకటేశ్వర్లు, రామదాసు, శ్రీను, రవిరాజు, మాజిద్ ఖాన్, నిఖిత తదితరలు పాల్గొన్నారు.

వెంకటాపురం (ఎం): గ్రామాల పరిశుభ్రత ధ్యేయంగా పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులను విస్మరిస్తే ఊరుకునేది లేదని బీబీజేపీ మండల అధ్యక్షుడు భూక్య జవహర్‌లాల్ అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఆరు రోజులుగా కొనసాగుతున్న జీపీ కార్మికుల నిరవధిక సమ్మెకు ఆ పార్టీ నాయకులతో కలిసి మంగళవారం సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సురేష్, రమేష్, రమేశ్, కొత్త వీరాస్వామి, కొడారి రవి, పేరుక రాజు, వెంకటేష్, రాజ్ కుమార్, గువ్వ శరత్, శ్రీధర్, రూప్ సింగ్, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు. అలాగే లక్ష్మీదేవిపేటలో డీ.వై.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి రత్నం ప్రవీణ్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికుల డిమాండ్లు నెరవేర్చాలని కోరుతూ అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ గట్టు కుమారస్వామి పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన



కాటారం: పోలింగ్ బూత్‌లను పరిశీలిస్తున్న ఆర్డీఓ వీరబ్రహ్మచారి

కాటారం /మల్హర్: సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు అధికారులు ఎన్నికల నిర్వహణ పనుల్లో నిమగ్నమవుతున్నారు. ఇందులో భాగంగా కాటారం మండల కేంద్రంలోని పలు పోలింగ్ కేంద్రాలను, మల్హర్ మండలంలోని వివిధ పోలింగ్ కేంద్రాలను ఆర్డీఓ వీరబ్రహ్మచారి మంగళవారం పరిశీలించారు. 145, 146, 147 నంబర్ గల పోలింగ్ బూత్‌లను పరిశీలించి స్థితిగతులపై ఆరా తీశారు. ఒక్కో బూతుకు కేటాయించిన ఓటర్ల సంఖ్య తదితర అంశాలను గూర్చి రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆర్డీఓ వెంట తహసీల్దార్ జీవాకర్‌రెడ్డి, ఆర్‌ఐ వెంకన్న, కాటారం రేంజర్ మధుబాబు ఉన్నారు.

‘మీసేవ’ కేంద్రాల తనిఖీ



రాజుపేటలో మీసేవ కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న ఈడీఎం దేవేందర్

మంగపేట: మండలంలోని మీసేవ కేంద్రాలను ఈడీఎం దేవేందర్, తహసీల్దార్ ఎంపెల్లి శ్రీనివాసులుతో కలిసి మంగళవారం తనిఖీ చేశారు. ఈ మంగపేట, రాజుపేటలోని పలు మీసేవ కేంద్రాలను పరిశీలించి ధరణి, మీసేవ తోపాటు సంబంధిత ధరల పట్టిక, ప్లెక్సీలను ఏర్పాటు చేయాలని నిర్వాహకులకు సూచించారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామన్నారు.